# పెళ్ళిచూపులు (ప్రేమ) కథ

- హేమబిందు

కామేశ్వరమ్మ ఖంగారుగా అటూ యిటూ తిరుగుతుంది. ఆ రోజు ఉదయంనుంచీ ఖంగారు గానే వుందామె. కారణం తన కూతురి ఆరవ పెళ్ళిచూపులు. ఈ సారయినా ఈ సంబంధం కుదిరితే ప్రతీసారీ యిలాగే అనుకుంటూ దేవుడికి మొక్కుకుంటుంది పాపం ఆ తల్లి. ఎప్పుడూ పెళ్ళిచూపులని అమ్మాయిని కూర్చోబెట్టటం... వారు రావటం చూడటం అమ్మాయి నచ్చలేదనటం.

తన కూతురు రంభ కాకపోయినా ఫర్వాలేదు బాగానే వుంటుంది. కాకిపిల్ల కాకికి ముద్దేనట... మరి మనకు... అది కాకుల విషయం. తన కేమిటి? తన కూతురు కేమిటి? యిది గాకపోతే యింకొకటి వీడు తప్ప మగాడేలేడా? ఈ మాత్రం ఆలోచనా జ్ఞానం, ధైర్యం వున్నాయి ఆమెకు

ఈ రోజు కామేశ్వరమ్మ భర్తకు హైద్రాబాద్ ప్రయాణం పడింది. ఏదో సంబంధం వుందనీ ఆఫీస్‌కొలీగ్ అడ్రస్ యిస్తే ఒక రోజు లీవ్‌పడేసి వెళ్ళాడు. వచ్చే ఆదివారం వస్తామన్న పెళ్ళి చూపులవాళ్ళు కబురు పంపారు, అనుకోకుండా అబ్బాయి వచ్చాడు మేం వస్తున్నామని.

అందుకే కామేశ్వరమ్మ ఖంగారు.

బయట రిక్షాలు ఆగాయి. కామేశ్వరమ్మలో ఖంగారు పెరిగింది. గదినుండి పరిగెత్తుకువచ్చారు యిద్దరమ్మాయిలు.

"తయారయిందే అమ్మాయి"

"ఆ అయింది పెద్దమ్మా"

పిల్లవాడు పిల్లవాని తల్లి తండ్రి లోపలికి వచ్చారు. కామేశ్వరమ్మ తడబడుతున్న ఆహ్వానాన్ని అందుకుంటూ వారు కూర్చున్నాక భర్త వూరెళ్ళిన విషయం చెప్పింది చేతులు నలుపుకుంటూ.

"ఫర్వాలేదు లెండి మేం చూడటానికి వచ్చింది మీ అమ్మాయిని. మీ వార్నిగాదు" అని ఓ వెధవ జోక్ వేసి బిగ్గరగా నవ్వింది స్త్రీ అనబడే మరో కాయం.

> వందనకు చెమటలు పోస్తున్నాయి. భయంతో వళ్ళు బిగదీసుకుపోతోంది. మాట్లాడాలి. ఏదో మాట్లాడాలి. లేకుంటే ఈ అవకాశం పోతుంది. వందనా ఏమిటీ పిరికితనం? ధైర్యం ఊ(.... అదీ - వెరీగుడ్ చెప్పెయ్.

ఇద్దరమ్మాయిలు పరుగున గదిలోకి వచ్చారు.

"ఏయ్ వందనా అతను ఎంతో బాగున్నాడు"

"అది సరే అమ్మ"

"వారితో మాట్లాడుతున్నారు" అరె.. అదిగో మీ అమ్మగారు వచ్చారు" అంటుండగానే కామేశ్వరమ్మ విస్తుపోతూ వందనవైపు ఆమె స్నేహితురాలు శిరీషవైపు మార్చి మార్చి చూడసాగింది.

"ఆంటీ మీరేం గాబరా పడకండి" అంది శిరీష.

"అదిగాదు"

"మరీ లేట్ చేయకండి నన్ను తీసుకెళ్ళండి" అంది.

"వందనా"

"శిరీషను తీసికెళ్ళమ్మా."

"ఏమిటే యిదంతా"

"అబ్బబ్బ మరేం ఫర్వాలేదండీ ముందు నన్ను తీసికెళ్ళండి"

"నాకెందుకో భయంగా వుంది. మీరిద్దరూ యిలా"

"ఏయ్ సరళా, భవానీ మీరు వాళ్ళతో కాస్సేపు వాగండి. ఈలోగా ఆంటీకి సర్దిచెప్పి వస్తాం"

వెళ్ళిపోయారు ఆ యిద్దరూ

"ఆంటీ ఏంలేదు. చిన్న తమాషా. యిప్పుడు వందన నా ఫ్రెండ్‌గా వుంటుంది. నేను మీ అమ్మాయిని. దీనికి మా చెస్ తప్పిపోవటం చూస్తూనే వున్నాం. ఎంత చదువుకున్నా యిలా పెంచబట్టి మాలో యింకా భయంపోక పెళ్ళిచూపులు అనగానే బిక్కచచ్చి చెమటలు పడుతూ మరో నిముషంలో స్పృహ తప్పుతుందా అన్నట్లుంటాం.

క్రితం మాచ్ నావలన తప్పిపోయింది వచ్చినతను నన్ను చేసుకుంటాననటంతో. ఇది అటూ ఇటూ తిరుగుతుంటుంది హడావుడిగా. అతని చూపు దీనిపై పడుతుంది అని నానమ్మకం. నిజంగా నా కంటే యిదే చక్కనిది కానీ కుదరటం లేదు. నిజంగా ఈ పెళ్ళిచూపులు అనే భయంకరమైన సీన్‌లో.

"నిజమేగాని యిది గొడవగా అయితే మీ మామయ్య తంతారు నన్ను"

"ఊరుకోండి ఆంటీ మీరు ధైర్యంగా వుండండి మీకేంగాదు"

"ఏమండోయ్ మీ అమ్మాయిని చూసుకోవటానికి లోపలికే వస్తున్నాను" అంటూ లోపలికి వచ్చింది మరోకాయం. మంచంమీద కూర్చునివున్న శిరీష లేచి నిల్చుంది. వందన పూలమాలను సరిచేసి పిన్‌కు పెడుతుంది."

"ఈ అమ్మాయేనా"

"అవునండీ" అంది పడుతున్న చెమటను జరీ చీరెతో అద్దుకుంటూ.

"అమ్మాయికేం బొమ్మలావుంది" అంటూ ముందుకు కదిలింది.

"చచ్చాంరా దేముడా" ముగ్గురూ అనుకున్నారు ఎవరి మనసులో వారే.

హాల్లో సరళా భవాని తెగవాగేస్తున్నారు. కామేశ్వరమ్మ శిరీషను తీసుకువచ్చి కుర్చీలో కూర్చోబెట్టింది వారి ఎదురుగా. తలవంచుకుని కూర్చుంది శిరీష.

ముగ్గురూ చూస్తున్నారామెను.

"తీసుకోండి సారు టిఫిన్ ప్లేట్" అందిస్తున్న వందన వంక చూశాడు ప్రభాకర్.

"మే ముగ్గురం ఈమె ఫ్రెండ్స్‌మండి. సరిగా చూడండి మా ఫ్రెండ్‌ని మళ్ళీ మళ్ళీ చూస్తా మనకుండా. అంకుల్ యిది తీసుకోండి" అంటూ ఆ యిద్దరికి స్వీట్ ప్లేట్స్ అందించింది.

"ఏం చదువుతున్నావమ్మా"

మరీ తల దించుకుంది శిరీష.

"ఏమిటోయ్ మరీ ఆ సిగ్గు చూడు అతని వైపు" శిరీష వెనకచేరి గుసగుసగా అంది. కొంచం తల పైకెత్తినట్లు ఎత్తి ఠక్కున దించుకుంది. ప్రభాకర్ వందననే చూస్తున్నాడు ఆమె చొరవకు మాటకారి తనానికి ముగ్ధుడౌతున్నాడు.

తల్లిదండ్రి ఏవేవో అడుగుతున్నట్లు ఆ అమ్మాయి ఏవేవో సమాధానాలు చెబుతున్నట్లు లీలగా విన్పిస్తున్నా చూపులు, ఆలోచన వందన మీదనే చిన్న చిరునవ్వుతో మృదువుగా విచ్చుకున్న పెదవులు, నిండైన డ్రెస్సింగ్ హాయి గొలిపించే జోక్స్ మరీమరీ నచ్చుతున్నాయి ప్రభాకర్‌కు.

"ప్రభాకర్ నువ్వేమైనా అడుగుతావురా"

"ఊహుఁ"

మరో పావుగంటసేపుండి మర్యాదలు బాగానే పొంది వెళ్ళిపోయారు.

ప్రభాకర్ ఆలోచనల నిండా వందనే వుంది.

అతిగా అలంకరించుకోక సింపుల్‌గా ఎంత బాగుంది. ముఖ్యంగా లైట్ ఎల్లోకలర్ డ్రెస్‌లో చామంతి పూవులా వుంది. ఆ అమ్మాయి అడ్రస్ తెల్సుకుని ప్రొసీడ్ అవుతే... అమ్మావాళ్ళకు కులం పట్టింపు దారిదేముంది? మరీ యిబ్బంది పెట్టక ఎంతిస్తే అంత తీసుకోవచ్చు. దేవుని దయ వల్ల కాస్ట్ ఒక్కటయితే అంతా క్లియర్.

"ఏయ్ భయపడకు వెళ్ళు"

"అమ్మో భయంగా వుందే"

వందన తలపై ఒక్కటేసింది శిరీష.

"ఎందుకు భయం? మొన్న బ్రహ్మాండంగా యాక్ట్‌చేసి. అయినా అతని దృష్టిలో గన్‌షాట్‌లా పడ్డావ్" నీకోసం తపించిపోతుంటాడు. ఒకవేళ పోడనుకో. ఒకసారి గుర్తు చేసినట్లుంటుంది చిన్నగా పరిచయం పెంచుకో తప్పేమీలేదు. ఎవరు చూసినా ఏదోవంక పెడుతుంటే మనం



యిలాంటి త్రోవలు తొక్కాలి తప్పదు. ఊఁ ఊఁ ప్రొసీడ్" అంటూ ముందుకు త్రోసి తను సందులోకి వెళ్ళిపోయింది. పదడుగులు నడిచి అతని దగ్గరికివచ్చి నమస్కారమండీ అందామనుకొని శిరీష చెప్పింది గుర్తొచ్చి.

"హలోసార్ గుడ్‌మార్నింగ్" అంది ఆనందంగా ముఖం పెట్టి.

"ముఖం వెలగాలి అంది. వెలుగుతుందో యిప్పుడు?' అతని ముఖంలో రియాక్షన్. ఓహో పర్వాలేదు. బాగానే వుందొచ్చు అనుకుంటూ చిరునవ్వుతో అతనికేసి చూడసాగింది.

"వెరీ గుడ్‌మార్నింగ్ ఏమిటి యింత ఉదయమే ప్రత్యక్షం అయ్యారు?" నిజంగా దేవత ప్రత్యక్షమైనంత సంతోషంగా వుంది అతనికి.

"ఈరోజు క్లాస్‌లు వున్నాయో లేవో అని

మా ఫ్రెండింటికి వెళ్ళాను అడగటానికి. అంతే వస్తూవస్తూ మిమ్మల్ని చూశాను. పలుకరించాను మర్చిపోయారా ఏమిటి మొన్న పెళ్ళిచూపులు" నొచ్చింది మాటలు.

"ఎంతమాట ప్రతిక్షణం గుర్తొస్తున్నారు" అన్నాడు నవ్వుగా నవ్వి.

"... లోపలికి పిలవరా" అంది. ఇంట్లో ..., తండ్రి మార్నింగ్ షోకి వెళ్ళారని తెల్సి ఆ విషయం తెలుసుననే శిరీష పరుగున వచ్చి తనని యిలా పంపింది.

"ఓ సారీ కమాన్ రండి" యిన్వైట్ చేయాలనుకున్నాను. మీరు వస్తారో రారో అని. రండి వందనా.

"అరె పేరు గుర్తుందే" అంటూ అతనివెంట లోపలికి వచ్చింది. సంతోషంగా నవ్వుతుంటూ ఆమెను కూర్చోమని చెప్పి తనూ కూర్చున్నాడు సైకిల్లో"

"అమ్మా నాన్నగారు మార్నింగ్ షోకి వెళ్ళారు ఫస్ట్ సినిమాకు"

"ఊహుఁ"

"నేను రేపు వెళ్ళిపోతున్నానండీ"

"అలాగా అప్పుడే దభాలున అని ఓ అయామ్ సారీ" అంది మెల్లగా.

"మీకు కనీసం కాఫీ అయినా యివ్వలేక పోతున్నాను" బాధగా అన్నాడు.

"ఫర్వాలేదు యిప్పుడే త్రాగి వస్తున్నాను"

నిముషాలు నిముషాలు మౌనం మింగేస్తుంటే ఏమిటో గాబరాగా వుంది ప్రభాకర్‌లో. మనసులో మాట చెప్పాలి మళ్ళీ అవకాశం రాదు...చెప్పాలి ...చెప్పాలి...చెప్పాలి...

"చూడండి వందనా.. పెద్దలు ఏవేవో అనుకుంటారు. మన మనసులో మాట చెపితే తట్టుకోలేరు మొన్న నేను చూసిన ఆ అమ్మాయి నాకు ఏమాత్రం నచ్చలేదు" నిజంగా చెబుతున్నాను. అక్కడున్న ప్రతిక్షణం మిమ్మల్నే చూశాను నేను నాకు మీరు మనస్ఫూర్తిగా నచ్చారు. మీ కాస్ట్ ఏమిటో మరోరకంగా అనుకోకండి ఎందుకంటే ఒక్క కొడుకుని. అమ్మానాన్నలకు దూరంగా వెళ్ళలేక అడుగుతున్నాను. కాస్ట్ కాకపోతే అని మీరు ఎదురు ప్రశ్న వేస్తే వారిని విడిచిపెట్టి మీతో వస్తాను. కాస్ట్ ఒక్కటే అయితే మీతో అమ్మానాన్నలతో వుంటాను. వందన మీ అభిప్రాయం చెప్పండి"

వందనకు చెమటలు పోస్తున్నాయి. భయంతో నస్సు బిగదీసుకుపోతుంది మాట్లాడాలి ఏదో మాట్లాడాలి. లేకుంటే ఈ అవకాశం పోతుంది. వందనా ఏమిటి పిరికితనం ధైర్యం ఊఁ అదీ వెరీగుడ్ చెప్పెయ్ నీ అభిప్రాయం.

శిరీష ఎంకరేజ్‌తో తనకిష్టమేనని చెప్పింది. ప్రభాకర్ తబ్బిబ్బయాడు.. కాస్ట్‌కూడా ఒకటే.

అపటింలో కట్నం మరీ ఎక్కువగా యివ్వలేదండి. యింట్లో ఉన్నవి ఆరువేలు. మరో పదివేలు తెచ్చి పదహారువేలు కట్నం యివ్వాల్సి వుంటుందనే

ఆందనాతో తండ్రి డబ్బుకోసం పడే అవస్థ గుర్తు వచ్చి ఆమాట అంది. యింతివ్వగలననికూడా అంది. ఓ.కె. అన్నాడు ప్రభాకర్.

మరో పావుగంట మాట్లాడి వెళ్ళిపోయింది వందన. ఎన్నెన్నో తీపితీపి కలలు కనేసాడు ప్రభాకర్. తెల్లవారి వందన తండ్రికి ఉత్తరం వచ్చింది అమ్మాయి నచ్చలేదన్నట్లుగా. కృంగిపోయాడాయన. ప్రభాకర్ వందన యింటికి వెళ్ళాడు వందన శిరీష ఇంటి అడ్రస్ చెప్పింది. అక్కడ కాఫీ త్రాగగానే శిరీష ఫాదర్ లాయర్ రజనీకాంత్‌రావ్ విషయం అంతా చెబుతుంటే కొయ్యబారిపోయాడు ప్రభాకర్"

గేటు తీసుకుని వస్తున్న తల్లిదండ్రులవైపు ఆశ్చర్యంగానట్లు లేచి నిల్చున్నాడు.

"రాత్రి మావాడు విషయం చెప్పాడండీ. ఆ క్షణం వద్దన్నాం. కానీ కాస్త ఆలోచించుకుని అమ్మాయికి పసుపు కుంకుమ పెట్టి మా అమ్మాయి అని అనిపించుకుపోదామని వచ్చాం. అమ్మాయి మాకు బాగా నచ్చింది. ఆ పిల్లకంటే బాగుంది. అని ఆయనతో అని "బజారునుండి నువ్వు వచ్చేసరికి ఈ విషయం నీతో చెప్పాలని మీ అమ్మ ఒకటే హడావుడి. ఆ నువ్వెళ్ళవే లోపలికి. "అమ్మా శిరీ ఆంటీని లోపలికి తీసికెళ్ళు" బయటకు వచ్చిన శిరీషను చూసి తెల్లబోయారిద్దరూ. గుబురు మీసాలచాటున నవ్వుకున్నారు. లాయర్ రజనీకాంతరావు గేటు తీసుకుని వస్తున్న వందన బొమ్మలా నిల్చుండిపోయింది వారందర్ని చూసి.

*


